# నీతో ఉంటే జీవితం వేదనైనా రంగుల పయనం

నీతో ఉంటే జీవితం వేదనైనా రంగుల పయనం
నీతో ఉంటే జీవితం భాటేదైనా పువ్వుల కుసుమం (2)
నువ్వే నా ప్రాణాధారము...నువ్వే నా జీవధారము (2)

చరణం 1:
నువ్వే లేకపోతే నేను జీవించలేను నువ్వే లేకపోతే నేను బ్రతుకలేను
నువ్వే లేక పోతే నేను ఊహించలేను నువ్వే లేక పోతే నేను లేనేలేను (2)
నిను విడిచిన క్షణమే
ఒక యుగమై గడచె నా జీవితము చెదరిన నా బ్రతుకే
నిన్ను వెతికే నీ తోడు కోసం(2)
//నువ్వే నా ప్రాణాధారము //

చరణం 2:
నీతో నేను జీవిస్తాలే కల కాలము నిన్నే నేను ప్రేమిస్తానే చిరకాలము
లోకంలో నేనెన్నో వేతికా అంత శూన్యము చివరికీ నువ్వే నిలిచవే సదాకాలము (2)
నిను విడువను దేవా నా ప్రభువా నా ప్రాణనాధ
నీ చేతితో మలచి నను విరచి సరిచేయునాధ (2)
( నువ్వే నా ప్రాణాధారము )

Neetho unte jeevitham
Vedanaaina rangula payanam
Neetho unte jeevitham
Bhaatedaina puvvula kusumam (2)
Nuvve naa pranaadhaaramu...
Nuvve naa jeevadhaaramu (2)

Charanam 1:
Nuvve lekapotey nenu jeevincha lenu
Nuvve lekapotey nenu bratukalenu
Nuvve lekapote nenu oohincha lenu
Nuvve lekapote nenu lene lenu (2)
Ninu vidichina kshaname
Oka yugamai gadache naa jeevithamu
Cheddarina naa bratuke
Ninnu vetike nee todu kosam (2)
(Nuvve naa pranaadhaaramu)

Charanam 2:
Neetho nenu jeevistale kala kaalamu
Ninne nenu premistane chirakaalamu
Lokamlo nenenno vetika antha shoonyamu
Chivariki nuvve nilichave sadaakaalamu (2)
Ninu viduvanu devaa
Naa prabhuvaa naa praananaadha
Nee chetito malachi
Nanu virachi saricheyunaadha (2)
(Nuvve naa pranaadhaaramu)